# సంఘము

## (The Church)

**పాఠ్యోద్దేశం** : క్రీస్తు శరీరంలవలె సంఘము పనిచేసినప్పుడు క్రీస్తునందున్న క్రైస్తవుల మానసిక వాతావరణాన్ని అది ఎలా ప్రభావితం చేస్తుందో చూపించుట.

## ఉపోద్ఘాతము

సువార్త ప్రకటన, సాతాను అధికారం క్రింద ఉన్న వారి బదిలీ, దేవుని రాజ్య పౌరుల సాంఘీకీకరణం అనే బాధ్యతలు యేసుకు ఉన్నాయని ఈ ఐదవ భాగం పరిచయ వాక్కులలో ప్రస్తావించుకున్నాము. తన లక్ష్యాలను సాధించటానికి యేసుకు మంచి ప్రణాళిక ఉంది. భూమి మీద ఒక ప్రత్యేకమైన వ్యవస్థను పెంపొందించటం ఆయన ప్రణాళికలోని ముఖ్య భాగం. భూమి మీద ఇలాంటి వ్యవస్థ ఎన్నడూ ఉండలేదు. ఈ వ్యవస్థ క్రీస్తు సంఘం లేక క్రీస్తు నందు దేవుని సంఘము (రోమా 16:16; 1 థెస్స. 2:14). ఈక్రింది లేఖనంలో యేసు తన పథకాన్ని తన శిష్యులకు బయలుపరిచినారు.

> *అందుకు సీమోను పేతురు- నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు-సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను.* *మత్తయి 16:16-18*

జీవితంలోని **సముచిత స్థానములను** గూర్చి మనుష్యులు తరచూ మాట్లాడతారు. వాటివాటి జాతుల ప్రకారం జంతువులకు ప్రత్యేకమైనజీవావరణ అవసరాలు కావాలని మనకు తెలుసు. దేవుడు వివిధజాతుల జంతుజాలములను సృష్టించకపూర్వమే, ప్రతిజాతికి అనుగుణమైన నివాస స్థానములను రూపొందించటం జరిగింది. జీవావరణ ములో జీవరాసుల నివాసస్థానములు వాటి స్థావరాలను, వాటి సముచిత స్థానములు వాటి జీవసరళిని తెలియజేస్తాయని జీవావరణ శాస్త్రజ్ఞుల ద్వారా చెప్పబడినది. ప్రజలకు కూడ ఒక నివాసస్తానం అవసరమైఉంది.

ఆలోచన చేయడానికి, పథకాలు రూపొందించుకోటానికి కావలసిన సామర్థ్యం దేవుడు మనకిచ్చాడు. అందుచేత, జీవావరణ వ్యవస్థను మనకు కావలసిన రీతిలో మార్పు చేసుకోగలం. అంటే, మనకు అనుకూలమైన ఆవాసాన్ని మనం ఎన్నుకోగలిగే అవకాశం మనకు ఉంది. శీతల మండలంలో (Alaska) గానీ, ఉష్ణమండలంలో (Florida) గానీ, ఐరోపా ఖండంలోని గానీ, ఆసియా ఖండంలో గానీ ఎక్కడైనామనం నివసించగలం. అయినప్పటికీ, జీవన విధానంలో మాత్రం ఒక సముచిత స్థానాన్ని అకారణంగా ఎన్నుకొని మనకు కావలసిన విశిష్టశక్తిని సాధించలేము. తనకు కుమా రులుగా ఉండటానికే దేవుడు మనల్ని సృష్టించాడు. అయితే, పాపం, మరణం అనేవి లోకంలోనికి రావటానికి సాతాను కారకుడయ్యాడు. తత్ఫలితంగా, మానవుల ఆత్మీయ స్థానాలు "తారుమారు" అయ్యాయి. మానవ జాతి మనుగడ సాగించటానికి కావలసిన జీవావరణ పరిసరంలో రసాయనిక, జైవిక, భౌతిక అంశాలు ఇమిడి వుంటాయి. తన యొక్క నిత్య రాజ్యంలో కుమారులుగా ఉండటానికి దేవుడు మానవులను సృష్టించిన కారణాన, అత్యంత సునిశితమైన **ఒక ఆత్మీయ పరిసరం** మనకు అవసరమైంది. "నా సంఘమును కట్టుదున" ని యేసు చెప్పినప్పుడు, అట్టి ఆత్మీయ పరిసరం ఆయన మనస్సులో ఉంది.

"సంఘము" అనే తెలుగు మాట **"ఎక్లీషియా"** అనే గ్రీకు పదం నుండి వచ్చింది. "బయటకి పిలువబడినవారు" అని దాని భావం; నా సంఘమును కట్టుదునని యేసు చెప్పినప్పుడు ఈ భావంలోతోనే ఆయన మాట్లాడాడు. **"బయటకి పిలువబడిన"** ప్రజలను గూర్చి అర్థం చేసుకోవాలంటే లోకంలోని రెండు పరిధులు అనే భావం గ్రహించటం అవసరమని మొదటి పాఠంలో నిర్ధారించాము. పిలుపు గానీ, లోకం నుండి క్రీస్తులోనికి రావటం గాని, సంఘము కాదు. కాని, "బయటకి పిలువబడినవారే" సంఘము. మనమే సంఘం. సంఘ సభ్యులలో ప్రతివాని కోసం సంఘం ఒక ఆరోగ్యవంతమైన ఆత్మీయ వాతావరణాన్ని ఎలా రూపొందిస్తుందో ఈ పాఠంలో మనం చదువు కుందాం.

## పాఠము

యేసు లోకానికి వచ్చి, తన స్వరక్తంతో సంఘాన్ని కొన్నారు. అయినప్పటికీ, ఆయన ఎక్కువగా రాజ్యాన్ని గూర్చియే బోధించారు (అపొ. కార్య. 20:25-28). ఈ సంగతి ఎరిగిన క్రైస్తవ బోధకులు ఎవరైనా సంఘం, రాజ్యం అనే ఈ రెండు గుర్తింపు పదజాలాలు ఒకదానితో ఒకటి కలిగి వున్న సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తారు. దేవుని రాజ్యాన్ని గూర్చి బోధించి, క్రీస్తునందున్న దేవుని సంఘాన్ని అంటే క్రీస్తు సంఘాన్ని మనం స్థాపించగలం అని మనం గ్రహిస్తే, రాజ్యానికి సంఘానికి వున్న సంబంధం కొంత వరకు మనకు అర్థమైనట్లే. ఫిలిప్పు సమరయ పట్టణం వెళ్ళి దేవుని రాజ్యాన్ని బోధించి, క్రీస్తు సంఘాన్ని స్థాపించాడు (అపొ. కార్య. 8:12; 1 కొరింథీ. 3:10). ఇది సరియైన పేరు కాదని గమనించండి. ఇది నిర్దిష్టమైన కొంత మంది ప్రజల్ని గుర్తిస్తుంది; అయినప్పటికినీ, క్రొత్త నిబంధనలో ఇది కేవలం గుర్తించే ఒకేఒక్క పదజాలమైయున్నది. "కొంత మంది నిర్దిష్టమైన ప్రజలు" అనేది "క్రీస్తునందు"న్న ఆయన ఆలయములో ఆయనతో ప్రస్తుతము సహవాసములో ఉన్న దేవుని యొక్క సమర్థవంతమైన కుమారులు మరియు కుమార్తెలను గుర్తిస్తుంది (2 కొరింథీ. 6:16-18).

ఒకరాజ్యం లేదా దేశం యొక్క పౌరుల సంఖ్య అందు జన్మించినవారి సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ వారు ఇంకా ఎక్కువ మంది పౌరులు కావాలనిఅను కొంటే ఆ రాజ్యం తాలూకు మంచి గుణాలను వారు ఇతర రాజ్యాలలోని పౌరులకు ప్రకటించవలసివుంటుంది. ఆ ప్రకటన విన్నవారిలో కొంతమంది వారు విన్నదానిని విశ్వసిస్తే, వారు ఆ పిలుపును అంగీకరించినవారై తమ నివాసస్థలాన్ని మార్చుకోగలుగు తారు. అప్పుడు వారు బయటకి పిలువబడినవారు అవుతారు. అదేరీతిగా, అపొస్తలుడైన పౌలు ఎఫెసు పట్టణం వెళ్లి దేవుని రాజ్యాన్ని బోధించాడు క్రీస్తు యొక్క సంఘాన్ని స్థాపించాడు అది ఆయన శరీరముగా పనిజేస్తుంది (అపొ. కార్య. 19:8; ఎఫెసీ. 5:22-32). కొలొస్సయ పట్టణంలో కూడా కొందరు సాతాను రాజ్యంలోనుండి విడుదల పొంది, దేవుని రాజ్యంలోకి బదిలీ అయినారు (కొలొస్స. 1:13). వారు తమ నివాసమును మార్చుకొనిరి. ఆ తరువాత పౌలు చెరసాల నుండి వ్రాస్తూ వారిని "కీస్తునందు విశ్వాసులైన సహోదరుల"ని గుర్తించాడు. (కొలొస్స. 1:2). ఇప్పుడు తమ ఆత్మలకు అనుకూలమైన సముచిత స్థానం వారికున్నది (హెబ్రీ. 12:9).

సంఘం అనే మాటను యేసు కేవలం మూడు సారులు మాత్రమే సువార్తలలో ప్రయోగించారు. దీనికి కారణం అప్పటికింకా సంఘం స్థాపింపబడకపోవటమేనేమో! దయచేసి, మత్తయి 16:18; 18:17 చదవండి. మన యొక్క ఆత్మీయ స్థానాల కోసం యేసు నిర్మించిన ప్రదేశం (సంఘం) తాలూకూ సూత్రాలు కనీసం మూడింటినైనా మనం ఈ లేఖనాలలో చూడగలుగుతాము. మొదటి సూత్రం, యేసుక్రీస్తు దేవుని కుమారుడని సంఘ సభ్యులంతా నమ్మాలి. ఈ బండ మీద నా సంఘమును కట్టుదునని యేసు చెప్పిన మాటలలోని పునాది బండ ఇదే (1 కొరింథీ. 3:11;1 పేతురు 2:6-9).. దేవుని కుమారునిగా యేసు నందుంచిన విశ్వాసము ''బండ.'' దీనిపైనే యేసు తన సంఘము కట్టుదునని చెప్పాడు (1 కొరింథీ. 10:4; హెబ్రీ. 11:39, 40). కొందరు అనుకొనుచున్నట్లుగా పునాది బండ పేతురు కాడు. రెండవ సూత్రం, సంఘం దైవిక కుటుంబం. మనం దేవుని ఇంటివారం (ఎఫెసీ. 2:19; హెబ్రీ. 2:11-13). దేవుని రాజ్య ప్రవేశంలో క్రైస్తవులు పరలోక సంబంధమైన స్థలాలలో కూర్చున్నారని ఎఫెసీ. 2:6 మరియు 2 పేతురు 1:11లను బట్టి మనం అర్థం చేసుకోగలుగుతున్నాము. మనమింకా దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోలేదు. అయితే, తీర్పు తరువాత స్వతంత్రించు కుంటామనే నిరీక్షణ మనకుంది (యాకోబు 2:5). మూడవ సూత్రం, బుద్ధిపూర్వకంగా పాపం చేస్తున్నవారి సహవాసాన్ని సంఘం తిరస్కరిస్తుంది. "...పులిసిన పిండి కొంచె మైనను ముద్దనంతటిని పులియజేయునని మీరెరుగరా?'' అని పౌలు అడుగుచున్నాడు (1 కొరింథీ. 5:6).

యోహాను 15:1-9లో యేసు సంఘమును ప్రస్తావించనే లేదు. అయినను, సంఘానికి సంబంధించి ఒక ప్రత్యేకమైన నిర్మాణ సూత్రం ఆయన ప్రసంగంలో కనుగొనబడుతుంది. ద్రాక్షవల్లి, తీగెలు అనే మాటలు ఆయన ఎందుకు ప్రయోగించి నారో గమనించుదాం. క్రీస్తు శరీరము వలె పనిచేసే సంఘాన్ని ముందుగానే తెలియ జేయు ఛాయారూపకమైన భావన ఆయన ప్రసంగంలో వుంది (కొలొస్స. 1:18). రోమా 11:16-20 లో ప్రస్తుత "దేవుని ఇశ్రాయేలును" దేవుని సంఘముగా గుర్తించుటకు పౌలు యేసు మాదిరిని ఉపయోగించాడు గలతీ. 6:16; ఫిలిప్పీ 3:3 చూడుము. కొరింథీలో వుండిన దేవుని సంఘానికి ఉత్తరం వ్రాస్తూ పౌలు, "మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు" అని చెప్పినాడు (1 కొరింథీ. 1:9). "మీరు క్రీస్తువారు క్రీస్తు దేవుని వాడు" అని కూడా అతడు చెప్పినాడు. (1 కొరింథీ. 3:23) ఈ క్రింది ప్రకటనలోపౌలు, పై లేఖనాలను స్పష్టీకరించటం మరియు యేసు చెప్పిన ద్రాక్షవల్లి -తీగెల సూత్రాన్ని సూచించటం జరిగింది.

> *ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము యొక్క అవయవములన్నియు అనేకములైయున్నను ఒక్క శరీరమైయున్నవో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు. ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసుల మైనను, స్వతంత్రులమైనను, మన మందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి. శరీరమొక్కటే అవయవముగా ఉండక అనేకమైన అవయవము లుగా ఉన్నది.* 1 కొరింథీ. 12:12-14.

రాజుగా యేసు ఏది సాధించాలో దానిని మనం మరచిపోరాదు. సాతాను రాజ్యంలో వున్న ప్రజలను పిలిచి, వారిలో నుండి దేవుని కుమారులను ఆయన అభివృద్ధి చేయాలి. దీనిని ఆయన సాధించాలంటే ఒక ఆత్మీయ వాతావరణాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఆయనకుంది. ఆయనను విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, ఆయన పిలుపుకు విధేయుడైన ఎట్టి మనిషినైనా ఆయనఅట్టి ఆత్మీయ వాతావరణంలో పునఃసాంఘికీకరణం చెందించగలడు. పునఃసాంఘికీకరణం అంటే క్రీస్తు సారూప్యంలోకి మార్పు చెందటం. ఈ ఉద్దేశాన్ని సాధించటానికే యేసు సంఘాన్ని స్థాపించారు.

క్రీస్తుయొక్క సంఘాన్ని అర్థం చేసుకోటానికి రెండు పరిధుల భావం తప్పకమనకు అర్థం కావాలి. అంతేకాదు, బైబిలులో చెప్పబడిన సంఘం క్రీస్తుయొక్క శరీరముగా మాత్రమే పనిచేస్తుంది అనికూడా మనం గ్రహించాలి. నిజమైన విశ్వాసులను తీసుకొని, ఆత్మీయముగా తన శరీరాన్ని వృద్ధి పొందించటమే క్రీస్తుయొక్క ప్రణాళిక. "... ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా వుండి, ఒకని కొకరము ప్రత్యేకముగా అవయవములమై ఉన్నాము" అని చెప్పి ఇదే విషయాన్ని పౌలు ప్రకటించాడు (రోమా 12:4,5). "ఒకని కొకరము ప్రత్యేకముగా అవయవములమై వున్నాము"ని అర్థం చేసుకోవాలే తప్ప మనంతట మనం ప్రత్యేకమైన వారము అని మనం తలంచుకొన రాదు. క్రీస్తు శరీరాన్ని ఆలోచించకుండా క్రీస్తును గూర్చి ఆలోచన చేయలేము. యేసును, ఆయన

సంఘాన్ని విడివిడి రూపాలుగా కాక, ఇరువురినీ ఒక్కటేయూనిట్టుగా మనం చూడాలి. "ఈ మర్మము గొప్పది. అయితే, నేను క్రీస్తును గూర్చియు, సంఘమును గూర్చియు చెప్పుచున్నాను" అని పౌలు చెప్పినాడు (ఎఫెసీ. 5:32).అతడు కొరింథీలోని సంఘమును క్రీస్తు యెదుట ఒక కన్యయైన వధువుగా నిలబెట్టాలని కోరుతున్నాడు (2 కొరింథీ. 11:2). ఒకవేళ ప్రేమ గనుక సహవాసములో కేంద్రస్థానము కానట్లయితే మనము వివాహమును గూర్చి కాని లేదా సంఘమును గూర్చి కానిసరిగా తలంచలేము (రోమా 12:9-13).

సమాధానమను బంధం చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధ కలిగిన వారమై ప్రేమతో ఒకని నొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపుకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను, సాత్వికము తోను నడుచుకోవాలని మనం ఎందుకు బ్రతిమాలబడితిమో ఇప్పుడు అర్థం చేసుకోగలుగుతున్నాము (ఎఫెసీ. 4:1-3). సంఘమును క్రీస్తు శరీరముగాను, క్రైస్తవులను క్రీస్తు శరీరంలోని అవయవాలుగాను మనం దృష్టించినప్పుడు, "ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుటవలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తుకు విరోధముగా పాపము చేయువారగుచున్నారని" పౌలు చెప్పిన దానిని కూడా మనం అర్థం చేసుకోగలుగుతున్నాము (1 కొరింథీ. 8:12).

వ్యక్తిగతవాదం అనేది పాశ్చాత్య సంస్కృతిలో అంత ర్భాగంగా వున్నట్లు అగుపించు చున్నది. తూర్పు దేశాలలో కూడా ఇది వ్యాపిస్తూ ఉంది. యేసు కట్టిన సంఘాన్ని అర్థం చేసుకోటానికి గానీ, పూర్తిగా దానిని అంగీకరించటానికిగానీ చాలమందికి ఇది ఆటంకం అయ్యింది. మనలను మనం ఎంచుకొనతగినదానికంటే హెచ్చుగా లేక వ్యక్తిగతంగా ఎంచుకోకపోవటం సాధ్యం కావటం లేదు (రోమా 12:3-5). సంఘమంతా ఒకే ఒక యూనిట్టుగా తలంచవలసిన సవాలు మనకుంది. యేసు క్రీస్తే ఆ యూనిట్టు. క్రైస్తవులు క్రీస్తు శరీరాన్ని రూపొందిస్తారు. మనయొక్క సముచితస్థానం ఇక్కడే కనుగొనబడుతుంది. తక్కిన ఏ స్థానమైనా మన స్వభావానికి అనుగుణ్యంగా ఉండదు. ఈ క్రింది లేఖనంలోని ఆలోచనను బట్టి ఇదే మనకు జీవం అని అర్థమౌతుంది.

> *భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచ బడుదురు.* కొలొస్స. 3:3-4.

క్రీస్తు యొక్క శరీరంలో అనేకమైన అవయవాలు ఉన్నాయి. అనేకమైన ఆ అవయవాలలో ఒక అవయవంగా క్రైస్తవుడు పని చేయాలని చెప్పబడింది. అంతేకాదు జీవితానికి సంబంధించిన ఆలోచనను యేసునే నడిపించనీయాలని కూడ మనకు చెప్పబడింది. ఆయన శిరస్సు ఆయన శరీరంలో క్రైస్తవుడు ఒక అవయవం. మనం శిరస్సును హత్తుకొని (కొలొస్స. 2:18,19), "ప్రతి ఆలోచనను క్రీస్తుకులోబడునట్లు చెర పట్టుతాము" (2 కొరింథీ. 10:5).

క్రైస్తవుల కోసం ఒక ఆత్మీయ పరిసరాన్ని రూపొందించటానికి యేసు ఇవ్విధమైన విశిష్ఠ నిర్మాణ రూపాన్ని ఎందుకు ఎన్నుకొన్నాడు? ఇది పాఠముయొక్క గురి. ఆరాధన కార్యక్రమాలలో కొన్నింటికి మాత్రమే హాజరై కొందరు క్రైస్తవులు ఆత్మీయ జీవితంలో క్షేమంగానే ఉన్నామని భావిస్తారు మెట్టుకు, ఏకాకులుగా బ్రతకాలనుకొనే ప్రజలు ఇతరుల సమక్షంలో సంతోషంగా ఉండలేరు ఇతరులతో కలిసి ఉండే సమయమంతటి లోను వారికి అసౌకర్యంగానే ఉంటుంది. వ్యక్తిగత వాదానికి ఆసక్తి చూపే క్రైస్తవులుగా రూపొందునట్లు ఇతరులతో కలవటానికి నిశ్చయంగా ఇష్టపడరు. అయినప్పటికీ,తన యొక్క సంఘాన్ని యేసు రూపొందించిన విధానం ఈలాగే వుంది. ఆయన ఒకే ఒక్క సంఘాన్ని స్థాపించాడని కూడా మనం జ్ఞాపకం చేసుకోవాలి. యేసు మనల్ని పరి పూర్ణంగా అర్థం చేసుకొంటారు. అందుచేత ఆయన కట్టిన సంఘం మన స్వభావానికి అనుగుణమైనది అని మనం తప్పక భావించాలి. కాబట్టి, వ్యక్తిగతావాదులుగా, ఏకాకులుగా జీవించే ప్రజలకు సహాయం అవసరం. మన యొక్క అభ్యంతరాలు మరియు అహంకారం అనే వాటిని జయించటానికి సంఘం సహాయం చేస్తుంది (యాకోబు 1:9,10; ఫిలిప్పీ. 2:1-4).

క్రొత్త జన్మ, నీతిమంతులుగా తీర్చబడుట, పరిశుద్ధ పరచబడుట అను బోధనలను ఈ ఐదవ భాగంలో ముందుగానే అర్థం చేసుకొన్నాము. రాజుగా, ప్రధానయాజకుడిగా యేసు పాత్ర మరియు వ్యక్తిగతంగా పరిశుద్ధాత్ముడు మనలో నివసించటం అనువాటిని గూర్చి కూడా నేర్చుకొన్నాము. మన తండ్రిగా దేవుడు మనల్ని ఎలా దీవిస్తాడో, క్రీస్తు నందున్నవారిపై సత్యం యొక్క శక్తి ఎంతగా వుందో మనం చూచినాము. అయితే,యేసు నిర్వహించుచున్న పరిశుద్ధపరచు కార్యక్రమం అంటే పునఃసాంఘికీకరణ కార్యక్రమానికి ఈ దీవెనలన్నీ సరిపోవు. సంఘం కూడా కావాలి. నిజంగా క్రీస్తు స్థాపించిన సంఘం దేవుని కుమారులను తయారు చేయు వ్యవస్థగా పని చేస్తుంది. ఇష్టపడేవారి సహకారాన్ని సంఘం ఆదేశిస్తుంది. దేవుని కుమారుల క్షేమాభివృదికోసం అత్యంత ఆవశ్యకమైన విశేషకాన్ని యేసు చేర్చునట్లుగా క్రైస్తవులు ఆయన శరీరంలో అవయవాలుగా పని చేయవలసిన అవసరం ఉంది. ఈ క్రింది లేఖనాలను ఆలోచించండి.

> *అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛకలిగి, తాను చూచినవాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు, తన శరీరసంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు, శిరస్సును హత్తుకొనని వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి ఆ శిరస్సు మూలముగా సర్వశరీరము కీళ్లచేతను, నరముల చేతను పోషింపబడి అతుక బడినదై, దేవునివలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది.* కొలొస్స. 2:18,19

> *అందువలన మనమిక మీదట పసిపిల్లలమైయుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగుర గొట్టబడిన వారమైనట్లుండక,*

*ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము.*
*ఎఫెసీ. 4:14,15*

*మన యొక్క సముచితస్థానాన్ని రూపొందించటానికి యేసుగానీ, దేవుడుగానీ లేక పరిశుద్ధాత్ముడు గానీ ఈ సమయంలో సరఫరా చేయలేనిది ఒకటుంది. దానినే మనం కలిగిఉండాలి. మనకు అవసరమైనదీ, మనం కలిగి వుండవలసినదియునైన ఆ దీవెన ఏదనగా "ప్రతి కీలు వలన కలిగిన బలము చేత అతకబడుట." శరీరంలోని ముఖ్య భాగాలు కలుసుకొనేది కీళ్ల దగ్గరేనని మనకు తెలుసు. ఈ పై లేఖనంలో పౌలు కీళ్లను గూర్చి మాట్లాడినపుడు బహుశా క్రైస్తవుల జీవితాలు పరస్పరంస్పందించటం ఆయన మనస్సులో వుండినదేమో! ప్రభువు యొక్క సంఘంలో ప్రతి కీలు సరఫరాచేయ వలసినది ఏమిటి? ఈ సందర్భంలో మనం జవాబు చెప్పవలసిన ప్రశ్న ఇదే. పరిశుద్ధ పరచబడు కార్యక్రమంలో ప్రతి కీలు వలన కలిగిన బలం ఎలాగు మనకు తోడ్పడు తుంది? అనేది తరువాత అడగవలసిన ప్రశ్న.*

ప్రతి కీలు సరఫరా చేయవలసిదేమిటి? ఈ ప్రశ్నకు జవాబు చెప్పటం సులభమే. క్రీస్తునందున్న మన సహోదరులకు, సోదరీలకు ఏమి చేయాలని యేసు ఆజ్ఞపించినారో దానిని చేయటమే ప్రతికీలు సరఫరా చేసేది. ఉదాహరణ: రోమా 12:9-21 జాగ్రత్తగా చదివిన తరువాత మనం క్రీస్తు యొక్క శరీరంలో ఇతరులతో కలిసిపోయిన సభ్యులుగా ఉండి, సహోదర ప్రేమను సరఫరా చేయాలనీ, జాతి విభేదాలు చూపించక ఇతరులను గౌరవించాలని తెలుసుకోగలుగుతాము. ఇతర సభ్యుల ఆనందంలోను, విచారంలోను మనం పాలు పంచుకోవాలని కూడా తెలుసుకుంటాం. వారి అక్కరలు తీర్చుటకు కానుక లివ్వాలి ఆతిథ్యం ఇచ్చేవారముగా కూడా ఉండాలి. మేలు చేత కీడును జయించటానికి కృషి చేయాలి. ప్రతీకారం తీర్చుకోవటం ప్రభువుకే అప్పగించాలి.

ప్రేమ అనేక దోషాల్ని కప్పుతుంది. కాబట్టి, ఇతర సభ్యులతో ప్రేమయందు అతక బడుటకు అన్వేషిస్తాము (కొలొస్స. 2:2; 1 పేతురు 4:8). నిజంగా అనాధలైన వారిని సంఘం విధవరాండ్ర "లెక్క" లో చేర్చుతుంది (1 తిమోతి 5:15). తగుమాత్రపు వస్త్ర ములను ధరించుకొందుము పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేస్తాము (1 తిమోతి 2:8,9). మనలోని ఒక సహోదరుడుగాని, సోదరిగాని సత్యంలో నుండి తొలగిపోయినా, లేదా పాపంలో చిక్కుకొనినా సాత్వీకమైన మనస్సుతో అట్టివారిని దారికి తీసుకొనిరావలెను (గలతీ. 6:1; యాకోబు 5:19,20). సంఘంలో సరియైన నాయకులను మనం నియమించుకొని వారిని గౌరవించాలి (1 తిమోతి 5:17-20). సభ్యులందరితో పాటు సమాజముగా కూడి ప్రేమచూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పుట ద్వారా మిగిలిన సభ్యులందరినీ ఆశీర్వ దింతుము (హెబ్రీ. 10:24,25). ఔను మన ప్రభువు యొక్క ఆజ్ఞలను గైకొనని వారి సహవాసం నుండి తొలగిపోవుట ద్వారా సంఘ క్రమశిక్షణను అమలు జరిపి క్రీస్తు శరీరానికి అవసరమైన దానిని సరఫరా చేస్తాము (రోమా 16:17). మేలు చేయటంలో మనం విసుగుచెందము (2 థెస్స. 3:11-13). తుదకు, మన యొక్కచెడు లక్షణాలను విసర్జింపయత్నించి, ఆరోగ్యకరమైన ఉద్వేగ వైఖరులను పెంపొందించు కుంటాము. ఒకనినొకడు కీర్తనలతోను, సంగీత ములతోను, ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుకుంటాము (కొలొస్స. 3:8-16).

"ఈ బండ మీద నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పినప్పుడు ఆయన మనస్సులో వుండిన క్రీస్తు సంఘం ఈలాంటిదే. సంఘ సభ్యుల సహకారం లేకుండా అది ఈ లోకంలో ఒక వాస్తవం కానేరదు. యేసు తన స్వరక్తమిచ్చి సంఘాన్ని కొన్నారు. అయితే ఆయన తనంతట తానే మన కోసం కట్టలేరు (అపో. కార్య. 20:28). సువార్తి కుణ్ణి, ఉపాధ్యాయ బృందాన్ని జీతానికి పెట్టుకొని దానిని కొనలేము. మనమే అది కావాలి. మానవుల స్వభావాన్ని యేసు ఎరుగును. అందుచేత, తనయొక్క శరీరముగా పనిచేయుటానికి ఆయన సంఘాన్ని వ్యవస్థీకరించినారు (యోహాను 2:24, 25), "ఏమనుష్యుడూ ఒక దీవి కాదు." అంటే, ఒంటరిగా జీవించలేడు. ఈ క్రింది లేఖనం సూచించినట్లు యేసుకు ఈ సంగతి తెలుసు.

*మనలో ఎవడును తనకోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు. మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రతుకుచున్నాము చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనం బ్రదికినను చనిపోయినను ప్రభువువారమై యున్నాము. తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రతికెను. అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల? నీ సహోదరుని నిరాకరింపనేల? మనమందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము.* *రోమా.14:7-10*

క్రీస్తు సంఘానికి వెలుపల మనం ఆయన కోసం జీవించలేము. తీర్పు దినమందు మనకు న్యాయాధిపతిగా ఉండటం తప్పితే ఆయన సంఘ నిర్మాణానికి వెలుపల మనకోసం అందుబాటులో ఉండడు. సంఘాన్ని పాడు చేయటం క్రీస్తు పనిని పాడు చేయటమేనని ఈ క్రింది లేఖనం చెబుతుంది.

*కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుస రింతుము. భోజనము నిమిత్తము దేవుని పనిని పాడుచేయకుడి సమస్త పదార్థములు పవిత్రములేగాని అనుమానముతో తినువానికి అది దోషము.* *రోమా. 14 :19,20*

దేవుని కుమారుల క్షేమాభివృద్ధి కోసం తగిన ఆత్మీయ పరిసరాన్ని మనం ఇంత వరకు వివరించిన సంఘం రూపొందిచగలదో లేదో చూడటానికి ఇపుడు ఈ పాఠాన్ని పరీక్షించుదాము. క్రీస్తు శరీరంలో మన యొక్క సముచిత స్థానం ఆత్మీయంగా ఎంతో విలువైనది. ఎందుకంటే సాతాను పిల్లలను యేసువంటి వారిగా అది మార్పు చెందించగలదు. ఒక గొప్ప సూత్రాన్ని ఆధారం చేసుకొని మన పాఠాన్ని పరీక్షించుదాం. ఆ గొప్ప సూత్రం ఏదంటే, నిత్య జీవము అనుమాటలోని జీవాన్ని గూర్చి మనంమాట్లాడా లంటే సంఘ సభ్యులు దేవుడు అనువారి మధ్య గల సంబంధాన్ని గూర్చి మాట్లాడ కుండా ఉండటం సాధ్యం కాదు. ఉదాహరణకు -ఒక

సమాజంతో సాంగత్యం చేయకుండా ఎవరును ఆ సమాజంతో సాంఘీకీకరణం చెందలేరు. అన్నీ కాకపోయినా అధిక భాగం జీవ నియమాలు మానవునికి- మానవునికి, దేవునికి- మానవునికి మధ్య వుండవలసిన సంబంధాన్ని ఆదేశిస్తాయి.

ప్రేమించటానికి ఎవరో ఒకరు లేకపోతే సహోదర ప్రేమను మనం ఆచరణలో ఏలాగు పెట్టగలం? "శూన్యం" మీద దయను కనుపరచలేముగదా! ప్రేమ జీవిత సూత్రము ఒక సంఘం లోని సభ్యులు తమ విశ్వాసాన్ని, జీవితాల్ని ఎంత సన్నిహితంగా మలుచుకోటానికి సమర్థులౌతారో అంతే స్థాయిలో బైబిలులో చెప్పబడిన సంఘానికివారు చేరువగా ఉంటారు అని పై సంగతిని బట్టి మనం నిర్ధారించవచ్చు. మరోవిధంగా చెప్పా లంటే యేసుక్రీస్తు యొక్క సువార్తలో బైరాగులకు, సన్యాసులకు స్థానం లేదు. భౌతిక కుటుంబానికి స్థానముంది. అయితే, ఇతరులైన క్రైస్తవులతో మనం సన్నిహిత సంబంధం కలిగి ఉండవలసిన అవసరం మనకుంది. (లూకా 14:26). సంఘము అనే ఆత్మీయ కుటుంబంలో మనం సభ్యులుగా మెలగాలి. ఎందుకంటే ఇది నిత్యత్వము గలది (1 పేతురు 1:2-25).

అరణ్యాల్లో, ఆశ్రమాల్లో ఏకాంతంగా జీవించవలసిన అవసరం మనకు లేదు. ఎందుకంటే, అలాటి జీవితం దేవుడు మనల్ని సృష్టించిన విధానానికి వ్యతిరేకం. "దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును" (1 కొరింథీ. 15:33). అయినను, మనం ఇతరులవశమై మోసపరచబడవలసిన అగత్యం లేదు. యేసు ఇందు కోసమే తన సంఘాన్ని స్థాపించారు. నీతిమంతులతో ప్రాథమిక సంబంధాన్నివృద్ధి చేసుకోగలుగు నట్లు యేసు మనల్ని దుష్ట సాంగత్యంలో నుండి బయటకి పిలిచినారు. ప్రజలు ఒకరితో ఒకరు అత్యంత సన్నిహితంగా మెలగుచుండినప్పుడే వారు ప్రాథమిక సంబంధాలు కలిగినవారు అవుతారు. ఆత్మీయత, సన్నిహితత్వం, పరస్పర సహకారం. ప్రాథమిక సంబంధాలకు ఉదాహరణ. అప్పుడు ఏడ్చేవారితో ఏడ్వగలుగుతాము. నవ్వే వారితో నవ్వగలు గుతాం. ఆరోగ్యవంతమైన మానవ పరిసరాల్ని రూపొందించ టానికి కేవలం గుణ సంబంధాలే సరిపోవు. అమ్మేవాడు -కొనేవాడు యజమాని జీతగాడు మొదలగు సంబంధాలు గౌణ సంబంధా లకు ఉదాహరణలు. పోస్ట్‌మేన్, కిరాణా మర్చంటు మొదలగువారితో మనం కలిగివుండిన స్నేహ పూర్వక సంబంధాలు గొప్పవే. అయితే, మానవ అభివృద్ధికి ప్రాథమిక సంబంధాలు అవసరం . మన కోసం యేసు సాధించే లక్ష్యాలలో ఒకటి మన యొక్క ప్రాథమిక సంబంధాలు. మన మధ్యనెలకొనే పరిస్థితులు ఏవో చూడవలసిన అవసరం మనకుంది. కొన్ని పరిస్థితులే అపొస్తలుడైన పౌలుకు, ఫిలిప్పీలోని సంఘానికి మధ్య ప్రాథమిక సంబం ధాల్ని నెలకొల్పాయి. వారి మధ్య గల సంబంధానికి ఆధారం ఏమిటో పౌలు ఈ క్రింది లేఖనంలో వివరిస్తున్నాడు.

> *నా బంధకముల యందును, నేను సువార్తపక్షమున వాదించుటయందును, దానిని స్థిరపరచుటయందును, మీరందరు ఈ కృపలో నాతోకూడా పాలివారై యున్నారు గనుక నేను మిమ్మును నా హృదయములో ఉంచుకొనియున్నాను. ఇందుచేత మిమ్మునందరిని గూర్చి యీలాగు భావించుట నాకుధర్మమే. క్రీస్తు యేసుయొక్క దయారసమునుబట్టి, మీ అందరిమీద నేనెంత అపేక్ష కలిగియున్నానో దేవుడే నాకు సాక్షి. మీరు శ్రేష్ఠమైన కార్యములను వివేచింపగలవారగుటకు, మీ ప్రేమ తెలివితోను, సకలవిధములైన అనుభవజ్ఞానముతోను కూడినదై, అంతకంతకు అభివృద్ధిపొందవలెననియు, ఇందువలన దేవునికి మహిమయు స్తోత్రమును కలుగునట్లు, మీరు యేసుక్రీస్తువలననైన నీతిఫలములతో నిండికొనినవారై క్రీస్తు దినమునకు నిష్కపటులను, నిర్దోషులను కావలెననియు ప్రార్థించుచున్నాను.* ఫిలిప్పీ. *1:7-11.*

ఈ పై లేఖనాన్ని బట్టి ఫిలిప్పీయులు పౌలు హృదయంలో వుండినట్టూ, వారు ఒకరినొకరు ప్రేమించుకోవటమేగాక పౌలును కూడా ప్రేమిస్తున్నారని అర్థమౌతుంది (ఫిలిప్పీ. 4:15,16). ఈలాటి ప్రాథమిక సంబంధాన్ని వృద్ధి చేసిన పరిస్థితి కనీసం మూడు సూత్రాల మీద ఆధారపడి వుంది. మొదటిది, పౌలు, ఫిలిప్పీయులు ఉభయులు కలిసి సువార్త పనిలో పాలి భాగస్థులయ్యారు (7వ వచనం). రెండవది, వారు ఒక సామాన్యగురిని కలిగి వున్నారు. అంటే, వారు యేసు రాకడ కోసం కనిపెడు తున్నారు (10వ, వచనం). ఈ రెండు సూత్రాలు వారికి ఏక భావం, ఏకమనస్సు కలిగించాయి (ఫిలిప్పీ. 1:27,28). మూడవ సూత్రం మొదటి రెండు సూత్రాల ఫలితమై వుంది. క్రీస్తు కోసం వారు కలిసి శ్రమించారు కలిసి ఆనందించారు (ఫిలిప్పీ. 1:29,30). ఆనాటి సంఘాలతో పౌలు కలిగివుండిన సంబంధాలు ఊరకే సంభవించ లేదు. ఈ మూడు సూత్రాల మీద ఆధారపడి ఆ సంబంధాలు యేర్పడ్డాయి. ఈ సూత్రాలు సంఘాలలో పనిచేస్తున్నప్పుడు ప్రాథమిక సంబంధాలు వృద్ధి చేసుకోవటం ఎలాగు అని ఆలోచించవలసిన అవసరం మనకు ఉండదు ఎందుకంటే, వాటంతట అవే మన మధ్య యేర్పడతాయి.

యేసు యొక్క సంఘాన్ని మనం ఈ రూపంలో అర్థం చేసుకొన్నప్పుడు ప్రాథమిక సంబంధాల్ని అభివృద్ధి చేసుకోటానికి ఈ సూత్రాలను నిశ్చయంగా వినియోగించు కుంటాము. ఈ సంబంధాలు సంఘాన్ని చక్కగా అమర్చి, బలపరుస్తాయి. కీళ్ల వలన మాత్రమే అవి సరఫరా చేయబడగలుగు తాయి. క్రైస్తవుల జీవితాలు పరస్పరం స్పందిం చటం, పెనవేసుకోవటం కీళ్ల వద్దనే సంభవిస్తుంది. ఇట్టి పరిస్థితుల్లో మనం దేవునితో కూడా ప్రాథమిక సంబంధాల్ని కలిగి వుండగలుగుతాము. క్రైస్తవులకు మంచి ఆరోగ్యక రమైన మానసిక వాతావరణం లభించాలంటే ఈ రూపంలో ఉండిన సంఘం అత్యంత అవశ్యకం. అలాటి సంఘమే క్రీస్తునందున్న ఆత్మీయ ఆశీర్వాదాలలో ఒక ఆశీర్వాదమై వుంది. నా సంఘము అని యేసు చెప్పుకొనేది కేవలం ఇలాంటి సంఘాన్ని మాత్రమే. ఏదో ఒక లౌకిక సమూహం క్లబ్బుల వలె పనిచేసే సంఘాన్ని యేసు స్థాపించి ఉండలేదు.

సంఘములో "ప్రతి కీలు వలన కలిగిన బలము చేత అతుకబడే వాటిని" మనం తనిఖీ చేసిన యెడల మనం ఒక విషయాన్ని కనుక్కోగలం. అదేమంటే, సాంఘీకీయత ద్వారా తృప్తిపరచబడే మన మానసిక అవసరాల్ని అవి సంతృప్తి పరుస్తాయి. మరో విధంగా చెప్పాలంటే,

ప్రతి మనిషిలోను కొన్ని సహజ అవసరాలు ఉన్నాయి ఇతరులతో సరియైన సంబంధాలు కలిగివుండినప్పుడు మాత్రమే అవి సంతృప్తిపరచబడ గలుగుతాయి. క్రీస్తు శరీరమువలే, సంఘం పనిచేయచుండినపుడు, సంఘసభ్యులు ఒకరిభావాలు ఒకరికి నిరభ్యంతరంగా వ్యక్తపరుచుకోవాలనే మానవ అవసరాన్ని అది తీర్చుతుంది. మనలను పరిశీలించి తెలిసికోలేని వారి కోసం మన హృదయాల్ని బయట పెట్టవలసిన అవసరం మనకుంది. ఈ విషయంలో సంఘాలు మరి ఎక్కువగా అభివృద్ధి చెందాలని అపొస్తలుడైన పౌలు సంఘాలను ప్రోత్సహించి నాడు (1 థెస్స. 4:9-12).

మన కంటే అధికమైన ఒక దానిని "పట్టు కోటానికి" సంఘం మనకు సహాయం చేస్తుంది. తనంతట తానే సంపూర్ణ వ్యక్తిగా ఉండటానికి మానవుడు ఉద్దేశింపబడలేదు. తుదకు పరలోకంలో కూడా దేవుని కుమారులుగా దేవుని రాజ్యంలో మనం చక్కగా అమర్చబడతాము. సంఘంలో "బలహీనులైనవారు" బలవంతులుగా ఉన్నవారిలో ఒక భాగమే (2 కొరింథీ. 13:4). ఆత్మీయ క్షేమం కోసం సంఘానికి చెంది వుండటం చాలా ముఖ్యం. ప్రభువు నుండి మనకు సహాయం అవసరం. అయినా, ఇతరులకు సహాయం చేయాలి అనే మానవ అవసరం మనకుంది (2 కొరింథీ. 1:4-7). ఈ అవసరం సుశిక్షత ప్రవర్తనను వృద్ధి చేస్తుంది. ఇతరులు మనలను అంగీకరించాలనీ, మన యోగ్యతల్ని ఇతరులు మనకు చెప్పాలనీ మనం కోరుకుంటాము. అలాటి అవసరం మనకుంది. ప్రభువుకు మనం ఎంతో విలువైనవారమని ఆయన మనకుచెబుతున్నారు. కోరుకుంటున్నారు (రోమా. 14:1). ఆహార నివాసాలు మానవ అవసరాలలోని ఇతర అవసరాలు. ఈ విషయాలలో మనకు ఎల్లప్పుడు భద్రత ఇవ్వటానికి సంఘాన్నిప్రభువు వాడుకుంటారు. భిక్షమెత్తి మనలను మనం హీనపరుచుకోనవసరం లేదు.క్రీస్తు శరీరము వలె సంఘము పనిచేస్తే అవసరాలలో ఉన్నవారికి అది సంతోషంగా సహాయం అంది స్తుంది. అత్యంత శ్రేష్ఠమైన రీతిలో మానవ అవసరాలు తీర్చటంలో పనిచేయునట్లుగానే ప్రభువు యొక్క సంఘం నిర్మింపబడింది.

బహుశా, సంఘాన్ని ఒకే ఒక యూనిట్టుగా గతంలో మనం చూచియుండిన దానికంటే మరింత అధికంగా ఆ రూపంలో దృష్టించటానికి ఈ పఠనం మనకు సహాయం చేస్తుందేమో! సంఘం ఒక్క యూనిట్టుగాను, ఆ యూనిట్టులో మనం ఉన్నామని మనం గ్రహించుకోవాలి. సంఘము దేవుని మందిరము. అయితే, మనం సంఘాన్ని వేరువేరు భాగాలుగా విడదీయవచ్చు. యేసుక్రీస్తు శిరస్సు క్రీస్తు శరీరాన్ని రూపొందించ టానికి క్రైస్తవులు ఏకమౌతారు. అంటే, సంఘమే ఆయన శరీరం. క్రైస్తవులు అవయవాలు. సహోదరులకు విరోధంగా మనం పాపం చేస్తే క్రీస్తుకు విరోధంగాపాపం చేసిన వారం అవుతాము (1 కొరింథీ 8:11, 12). సంఘం నుండి సాంఘీకీయ తను, శిరస్సు నుండి ఆజ్ఞలను స్వీకరించే అవయవాలతో క్రీస్తుశరీరం నిర్మింపబడింది. మెట్టుకు, దేవునితోను క్రీస్తుతోను పరిశుద్ధాత్మతోను కూడా సహవాసం మనం కలిగి వున్నాం. మన సహోదరులు, సోదరీలు ఒకప్పుడు మనల్ని తక్కువగా చూడవచ్చు. అయితే, దేవుడు మనల్ని తక్కువగా-చూడడు. అందువలన దేవత్వంతో సహవాసం మనకు చాలా ముఖ్యం. ఈ భూమి మీద మనం ఉండినంత కాలం ఆత్మీయ పరిస రాన్ని మనకివ్వటం కోసం క్రీస్తు శరీరం మీద ఆధారపడతాము. ఆ శరీరంలో మనం అవయవాలం. మన సాంఘీక అవసరాల్ని తీర్చటం ద్వారానే క్రీస్తు శరీరం మనఆత్మీయ పరిసరం అవుతుంది. ఇట్టి వాతావరణంలో మనం క్రీస్తు సారూప్యంలోకి మార్పుచెంద టానికి సహాయం దొరుకుతుంది.

యోహాను వ్రాసిన ప్రకటన ప్రకారం క్రీస్తు యొక్క వధువుగా సంఘం ఇప్పుడు తన్ను తాను సిద్ధపరచుకొంటుంది. ఎంతటి సముచిత స్థానం!

> *అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరము-సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదమని చెప్పగా వింటిని. మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్య బడెను అవి పరిశుద్ధుల నీతిక్రియలు.* ప్రకటన 19:6-8

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసు తన సంఘాన్ని ఎందుకు స్థాపించారు?
2. సముచిత స్థానం అంటే ఏమిటి? ఆవాసం అంటే ఏమిటి?
3. మానవాళికి సరిపడే సముచిత స్థానం ఏది?
4. మానవుని సముచిత స్థానాలను సాతాను ఎట్లు "నాశనం" చేసాడు?
5. సంఘం అనే మాట బైబిలులో వాడబడియుండగా ఆ మాటను వివరించుము.
6. "సంఘం" అనే మాటకు సంబంధించి యేసు యొక్క పరిమిత ప్రయోగంలో మనం నేర్చుకొనిన మూడు నిర్మాణ సూత్రాలు ఏవి?
7. "ద్రాక్షావల్లి", "తీగలు" అనే మాటలలో యేసు సంఘము యొక్క పనిని ఎట్లు ముందుగానే తెలియజేసారు?
8. సహోదరులకు విరోధముగా పాపము చేస్తే క్రీస్తుకు విరోధంగా పాపం చేసిన వారమౌతాం. అది ఎట్లో వివరించండి.
9. పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడిన కొందరికి క్రీస్తు సంఘంలో ఇమడటం బాధగా ఉంటుంది. పాశ్చాత్య సంస్కృతిలో సహజంగా ఉండిన సమస్య ఏది?

10. సంఘములోని క్రైస్తవులకు దైవత్వము సమకూర్చని దీవెనను పేర్కొనుము?
11. "ప్రతికీలు సరఫరా చేయు" ఆశీర్వాదముల జాబితాను సిద్ధం చేయుము.
12. క్రొత్త నిబంధనలోని సంఘంతో మనముండిన సంఘాన్ని పోల్చుకోవాలంటే మనం ఆలోచింపవలసిన మంచి విషయం ఒకటుంది. అది ఏమిటి?
13. సాంఘికీయత అనే మన అవసరం తీరటానికి ఏ విధమైన సంబంధాలు మనకు అవసరం?
14. యేసు సంఘమును తన వధువుగా తీసుకొనిపోవుటకు వచ్చినప్పుడు, సంఘము ఏ విధముగా అలంకరింపబడుతుంది?